## గౌరనీయ న్యాయమూర్తి శ్రీ. ఎస్.రవికుమార్

## సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు.25/2016

**తీర్పు:**

IX అదనపు జిల్లా న్యాయమూర్తి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వద్ద, ఏ.ఎస్.నెంబరు.71/2015లోని ఐ.ఏ.నెంబరు.1314/2015లో తేది.14-12-2015న ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

2. ప్రతివాదులు/అప్పీలుదారు మరియు ప్రతివాదులు నెంబరు.6 మరియు 7లను, దావా-షెడ్యూల్ ఆస్తి శాంతియుత స్వాధీనత మరియు అనుభవము నుండి కలుగచేయుటను మరియు ప్రత్యేకంగా, కరెంటు టవరు, దావా-షెడ్యూల్ ఆస్తి ఏ భాగంలోను నిర్మించుటకు నిరోధించుటకు కోరుతూ, ప్రస్తుత ప్రతివాది, శాశ్వత నిషేధ ఉత్తర్వు కొరకు ఓ.ఎస్.నెంబరు.69/2012 దాఖలు చేసెను, మరియు దావా పెండింగులో ఉండగా వాది మృతి చెందెను మరియు అతని చట్టబద్ధ వారసులు రికార్డులోని వాదులు నెంబరులు.2 నుండి 5 లుగా తీసుకువచ్చినారు, వారు ప్రస్తుత ప్రతివాదులు నెంబరులు. 2 నుండి 5 సాక్ష్యాలను పరిగణించి తేది.06-11-2015 తీర్పు ద్వారా కొట్టివేయబడినది దానిని ప్రశ్నించుచూ ప్రస్తుత వాదులు-ప్రతివాదులు నెంబర్లు.2 నుండి 5లు ఏ.ఎస్.నెంబరులు.71/2015 దాఖలు చేసెను మరియు అప్పీలు పెండింగులో ఉండగా, తాత్కాలిక నిషేధ. ఉత్తర్వు కోరుతూ ఐ.ఏ.నెంబరు.1314/2015 దాఖలు చేయబడినది.విద్యావంతులైన IX అదనపు జిల్లా న్యాయమూర్తి,పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, రికార్డులోని సాక్ష్యములను పరిగణించి అప్పీలు పరిష్కరించబడు వరకు ప్రత్యేకంగా టవరు నిలబెట్టుట, మరియు వైర్లు ఏర్పాటు చేయుట ద్వారా, దావా షెడ్యూల్- ఆస్తిలో ఏ విధంగాను జోక్యం చేసునకుండా నిరోధించుచూ అప్పీలు దారుడు మరియు ప్రతివాదులునెంబరులు. 6 మరియు 7లను వ్యతిరేకంగా, తాత్కాలిక విషేధ ఉత్తర్వును ఇచ్చెను. చెప్పబడిన ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత అప్పీలు దాఖలు చేయబడినది.

3. విద్యుత్ లైన్లు వేయు పని 94% మరియు విద్యుత్ టవర్లు నిలబెట్టుట 60 కిలోటర్లు

పైగా పూర్తైననట్లు గాను మరియు 100 మీటర్ల నిడివి వరకు టవర్లు ఏర్పాటు జరుగయున్నదనియు పేర్కొన్న అప్పీలు దారుని నివేదికను పరిగణించు, ఈ కోర్టు తేది.18-01-2016న నిషేధ ఉత్తర్వునకు మధ్యంతర రద్దు అనుమతించెను.

4. వాదులు అనగా ప్రతివాదులు నెంబరు.2 నుండి 5లు నోటీసు ఇచ్చినప్పటికీ, వ్యక్తిగతంగా గాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరు కాలేదు.

5. విద్యావంతులైన అప్పీలుదారుల వాదనలను విన్నారు.

6. మిగిలిన పని మొత్తము పూర్తి చేయబడినదనియు, టవర్లన్నీ కట్టబడినవనియు మరియు వాదులు ఒప్పుదల ఇచ్చినారనియు, వారికి జరిగిన నష్టానికి పరిహారం వారు పొందినందు వలన మరియు అసలు అప్పీలును ఉపసంహరించు ప్రక్రియలో ఉన్నారనియు, నివేదించబడినది.

7. సవాలు చేయబడిన తేది.14-12-2015. ఉత్తర్వుతో పాటుగా సాక్ష్య పత్రములను, పరిశీలించినాను .దావా షెడ్యూల్ ఆస్తియైన, వాదికి చెందిన భూమిలో టవర్లును నిలబెట్టుట, కరెంటు లైనన్లు ఏర్పాటు చేయుట నుండి అప్పీలుదారు-ఎ.పి.ట్రాన్స్కోను నిరోధించుచూ శాశ్వత నిషేధ ఉత్తర్వు కొరకు ముఖ్యమైన దావా విచారణ కోర్టు ఇరు పార్టీల సాక్ష్యమును అనగా మౌఖికయైన మరియు సాక్ష్య పత్రములు రెండింటిని పరిగణించిన మీదట, శాశ్వత నిషేధ ఉత్తర్వుకు సహాయంకు వారు, అర్హులు కారనియు మరియు మరి ముఖ్యంగా భారత టెలిగ్రాఫ్ చట్టం, సెక్షన్ 10(డి) క్రింద మరియు విద్యుత్ చట్టం, సెక్షన్ 16 క్రింద, వారు పరిహారము మాత్రమే కోరవచ్చును, కానీ, ప్రథమ అప్పీలు కోర్టు ఈ అంశములను పరిశీలించకనే, వాది యొక్క నివేదనల వలన ప్రేరేపితుడైన అప్పీలు పెండింగులో ఉండగా తాత్కాలిక నిషేధ ఉత్తర్వును అనుమతించెను.

విష్టతలపై వాదులు అనర్హులుగా ఉండగా అప్పీలులో తాత్కాలిక నిషేధ ఉత్తర్వును ఇచ్చుట అవాంఛనీయము మరియు ప్రాథమికంగా ఎటువంటి తాజా సాక్ష్యము లేకుండ గానే ప్రథమ అప్పీలు కోర్టు తాత్కాలిక నిషేధ ఉత్తర్వును ఇచ్చెను. తదుపరిగా, వారికి కల్గిన నష్టానికి వాదులు పరిహారం ఇంతకు ముందే అప్పీలు దారులను నుండి తీసుకొని యుండి మరియు అప్పీలునే ఉపసంహరించుకొనుటకు యోచన చేయుచుండగా, అప్పీలు పెండింగులో ఉండగా తాత్కాలిక నిషేధ

ఉత్తర్వును కొనసాగించుటలో ప్రయోజనం లేదు.

8. ఈ కారణముల రీత్యా, సవాలు చేయబడిన తేది.14-12-2015. ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది. పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే మూసివేయబడెను.

ఖర్చులు లేవు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి**

19 ఏప్రిల్, 2016